# విజయవంతముగా ముగిసిన మాల్దీవ్స్ రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ

నవంబర్ 17, 2013

మాల్దీవ్స్ రాష్ట్రపతి గా ఎన్నిక కాబడిన శ్రీ అబ్దుల్ల యామిన్ అబ్దుల్ గయూమ్ కు మరియు రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ శాంతియుతముగా మరియు విజయవంతముగా ముగిసినందుకు మాల్దీవ్స్ ప్రజానీకమునకు, భారత్ తన హృదయ పూర్వక శుభాకాంక్షలు అందిస్తోంది. అన్ని రౌండ్లలో అత్యధికముగా హాజరైన వోటర్లు, ఎన్నికల ప్రక్రియలో పాల్గొని తమ రాష్ట్రపతి తామే ఎన్నుకోవాలన్న మాల్దీవ్స్ ప్రజల యొక్క గట్టి కోరికను మరియు నిశ్చయన్ని వెల్లడిస్తుంది.

అన్ని వర్గాలు మాల్దీవ్స్ ప్రజల యొక్క తీర్పుని అంగీకరించడాన్ని మరియు స్థిరమైన పురోగతి మరియు అభివృద్ధి బాటలో దేశముని తీసుకువెళ్లాలన్న వారి నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాము.

ప్రజల మధ్య సంబంధాలతో, ఆర్థిక మరియు అభివృద్ధి భాగస్వామ్యము మరియు రక్షణ ఇంకా భద్రత సహకారములతో కూడిన భారత్ మాల్దీవ్స్ సంబంధాలు సంప్రదాయికంగా చాలా దగ్గరైన మైత్రీపూర్వకమైనవి మరియు సహకరపూరితమైనవి. భారత్ కొత్త మాల్దీవ్స్ రాష్ట్రపతి తో మరియు ఆయన ప్రభుత్వముతో సహకరించటానికి ఎదురు చూస్తూన్నది మరియు మాల్దీవ్స్ యొక్క ప్రయత్నాలలో భాగస్వామిగా కొనసాగుతుంది.

న్యూ ఢిల్లీ
నవంబర్ 17, 2013